




ఇద్దరు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కందుకూరు

ఉలవపాడు గ్రామంలోని వడ్డేపాలెం నివాసి పాకల అరుణ ఇంటి లో బంగారపు ఆభరణాలు ను దొంగలించిన ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి బంగారు నగలు స్వాధీనం చేసుకున్నలు డిఎస్‌పి బాలసుబ్రమణ్యం తెలిపారు. శనివారం డిఎస్పీ విలేకర్ల సమావేశంలోవివరాలు వెల్లడించారు. 2025 ఫిబ్రవరి 3న ముగ్గురు దొంగలు పాకల అరుణ ఇంటిని పగగొట్టి ఇంటిలోని 90గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకెళ్ళారు.వారిని అరెస్ట్ చేసి సుమారు రూ.6,00,000 విలువగల అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన ఉలవపాడు పోలీసులను అభినందించిన నెల్లూరు జిల్లా యస్.సి అభినందించినట్లు తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు చెప్పారు. సమావేశంలో కందుకూరు సిఐ అన్వర్ భాషా.ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ పాల్గొన్నారు.



వ్యవసాయం, ఇరిగేషన్‌లపై దృష్టి పెట్టండి..!



డిఆర్‌సి సమావేశంలో మాట్లాడుతోన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పి. నారాయణ

- ◆డిఆర్‌సి నిర్ణయం ప్రకారం పరిష్కారిస్తాం..
- ◆జాతీయ రహదారుల భద్రత ముఖ్యమే
- ◆డిఆర్‌సిలో వాడీవేడి చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వ్యవసాయం, ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని, డిఆర్‌సికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని మంత్రులను, ఎంఎల్ఎలు కోరారు. శనివారం జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి (డిడిఆర్‌సి) సమావేశం స్థానిక జెడ్‌పి మీటింగ్ హాల్లో నిర్వహించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయం, జలవనరులు, గృహనిర్మాణం, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, రోడ్డు ప్రమాదాల నివారణ మొదలైన అంశాలపై మంత్రులు చర్చించారు. ఆయాశాఖల అధికారులు నివేదికలను సభ్యులకు వివరించారు. ఎమ్మెల్యేలు పలు సమస్యల పరిష్కారంపై మంత్రుల దృష్టి తీసుకొచ్చారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మొంథా తుపానును సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అందరూ సమన్వయంతో పనిచేసి నష్టాలను నివారించగలిగామని, ఎక్కడా ప్రాణ, ఆస్తినష్టం లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు కష్టపడి పనిచేశారన్నారు. డిఆర్‌సి సమావేశంలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధశాఖలు, ఇరిగేషన్, జాతీయరహదారులపై మంచి చర్చ జరిగిందన్నారు. రాష్ట్రమంతా రబీ మొదలు, నెల్లూరు జిల్లాలో ఖరీఫ్ ఇప్పుడు మొదలవుత ుందని, ఈ సీజన్లను మార్పు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయమై సిఎం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇరిగేషన్‌కు సంబంధించి నీటి కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మెట్టప్రాం తాల్లో వాణిజ్య పంటల వైపు మొగ్గుచూపేలా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. జాతీయ రహదారులపై సమావేశంలో చర్చించారు. . రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎన్‌హెచ్ అధికారులతో భద్రతాచర్యలపై చర్చించారు. . ఎమ్మెల్యేలతో చర్చించి జాతీయరహదారుల కూడళ్ల వద్ద అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, ఎమ్మెల్యేల సూచనల మేరకు రోడ్డు భద్రతకు చర్యలు తీసుకొనేలా ఎన్‌హెచ్ అధికారులకు సూచించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఇక ప్రతి డిఆర్‌సి సమావేశంలో జాతీయ రహదారులపై ప్రత్యేకంగా చర్చించేందుకు అజెండాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరులో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో అమాయకులైన ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల ను నివారించేందుకు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఇక నుంచి ప్రతి డిఆర్‌సి సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటా మన్నారు. ఎన్‌హెచ్ అధికారులందరూ రోడ్డుభద్రతకు సంబంధించి, చేపడుతున్న ప్రాజెక్టు వివరాలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేకు తెలియజేయాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు. రాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని ఆక్వారైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆక్వారైతులకు 1.50 పైసలకే విద్యుత్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ 90శాతం మేర పూర్తయ్యిందని, పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జినిర్మాణం, వేలంపాలు మొదలైన 10శాతం పనులు పూర్తి చేయాలని కోరారు. మత్స్యకారులకు పెద్దబోట్లు కొనుగోలు చేసేందుకు సబ్సిడీతో పాటు బ్యాంకర్ల నుంచి రుణాలు మంజూరయ్యేలా అధికారులు దృష్టిపెట్టాలన్నారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గృహనిర్మాణంలో అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ల నుంచి రికవరీ చేసి పేదల ఇళ్లను పూర్తి చేయాలన్నారు. అనేక ఇళ్ల బేస్మెంట్లు కూడా చాలా నాసిరకంగా వున్నాయని చెప్పారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకుని పేదలకు నాణ్యమైన ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాను వలన నష్టపోయిన పశుపోషకులకు అందించే పశుదాణాను అన్ని నియోజకవర్గాలతో సమానంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి కూడా కేటాయిం చాలన్నారు. ఉపాధి హామీ పనుల కేటాయింపుల్లో కూడా నెల్లూరు రూరల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియో జకవర్గంలో చాలా మంది రైతులకు సాంకేతిక కారణాలతో అన్నదాత సుఖీభవ నిధులు జమకాలేదని, ఈ విషయమై అధికారులు పరిష్కరించి రైతుల నగదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్‌లో అనేక అక్రమాలు జరిగాయని, చాలా ఇళ్లు అసంపూర్తిగా మిగిలి పోయాయని, ఈ సమస్యపై ఆలోచన చేసి ఒక కొలిక్కి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని మంత్రులు, కలెక్టర్‌ను కోరారు. రహదారి ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జెడ్‌పి ఇన్‌ఛార్జి సిఇఒ శ్రీధర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

15న సాగునీరు విడుదల

- ❍7.30 లక్షలు 73 టిఎంసిలు
- ❍ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం
- ❍ఐఎబి తీర్మానం



ఐఎబి సమావేశంలో మాట్లాడుతోన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , పక్కన మంత్రులు పరూక్, పి. నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టుల కింద ఖరీఫ్ సీజన్‌లో సుమారు 7.30 లక్షల ఎకరాలకు 73 టిఎంసిలు కేటాయిస్తూ ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) తీర్మానించింది. శనివారం స్థానిక జెడ్‌పి కార్యాలయంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన నిర్వహిం చారు. ఇరిగేషన్ అధికారులు 2025-26 ఖరీఫ్ సాగుకు సంబంధించి సోమశిల జలాశయం కింద 5 లక్షల ఎకరాలకు 50 టిఎంసిలు, కండలేరు జలాశయం పరిధిలో 2,23,333ఎకరాలకు 22.33 టిఎంసిలు కేటాయించాలని ప్రతిపాదించారు. కండలేరు, సోమశిల జలాశయం పరిధిలో సుమారు 7.30 లక్షల ఎకరాలకు 73 టిఎంసిలు కేటాయిస్తూ ఐఎబి తీర్మానం చేసింది. ఇన్‌ఛార్జ్ మంత్రి ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలోని జలశయాలు, చెరువులు, పంటకాలువల్లో పుష్కలంగా నీరు ఉందన్నారు. సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. ఈ మేరకు జిల్లాలో 2025-2026 ఖరీప్ సాగుకు సంబంధించి సుమారు 5 లక్షల ఎకరాలకు 50టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు, కండలేరు జలాశయం నుంచి నెల్లూరు, తిరుపతి జిల్లాలకు తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 2,23,333 ఎకరాలకు 22.333 టిఎంసిల నీటిని మొత్తం సుమారు 7.30 లక్షల ఎకరాలకు 73 టిఎంసిల నీటి కేటాయింపులు చేసేందుకు అధికారులు ప్రతి పాదనలు సిద్ధం చేశారని, సభ్యులందరూ ఆమోదం తెలపాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రతిపాదించారు. ఇందుకు అందరూ ఆమోదం తెలిపారు. సోమశిల జలాశయం పరిధిలోని పెన్నార్‌డెల్టా, కనుపూరు కాలువ, కావలి కాలువ, జికెఎన్ కాలువ, దక్షిణ కాలువలకు, కండలేరు జలాశయం పరిధిలోని తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా కెఆర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్, ఎస్ఎస్‌జి కెనాల్ (నెల్లూరు,తిరుపతి)కు సాగునీటి, తాగునీటి అవసరాల కోసం ఈనెల 15వ తేదీ నుంచి నీటిని విడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు. ఏ ఒక్క రైతుకు కూడా ఇబ్బందులు లేకుండా సాగునీటి కేటాయింపులు జరిపినట్లు చెప్పారు. రాష్ట్ర పురపాలక పట్టణా భివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కనుపూరు కాలువ కింద ఆయకట్టును కచ్చితంగా లెక్కించి సాగునీటిని విడుదల చేయాలని సూచించారు.సోమశిల ఆఫ్రాన్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ లష్కర్లకు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేయించాలని మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. గండిపాలెం ప్రాజెక్టు మెయింటెనెన్స్ కూడా పట్టించుకోవడం లేదని, దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని,మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులు జరిగేలా చూడాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. కావలి, కందుకూరు ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఆయా నియోజ కవర్గాల్లో పలు ఇరిగేషన్ మెయింటెనెన్స్ పనులు త్వరగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జెడ్‌పి ఇన్‌ఛార్జి సిఇఒ శ్రీధర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఇ వెంకటరమణారెడ్డి, తెలుగు గంగప్రాజెక్టు ఎస్ఇ జికె సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.

డెంగీతో యువకుడు మృతి

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన డాలు సింహమణి (20) డెంగ్యూ జ్వరంతో మృతిచెందాడు. సింహ మనీ గత ఆదివారం నుంచి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ కందుకూరులో ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ప్లేట్లెట్స్ తగ్గిపోవడంతో గురువారం రాత్రి ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతిచెందాడు. ఏడాదిన్నర కిందట డాన్ సింహమనీ తల్లి అయినా డాలు లక్ష్మి కూలి పనులను నిమిత్తం చిన్న మాపాడు దగ్గర ఆటో ప్రమాదంలో మృతి చెందింది. తల్లి చనిపోయిన ఆరు నెలలకి తండ్రి డాలు హరిబాబు డయాలసిస్ చేయించు కుంటూ ఇంటి వద్ద చనిపోయాడు. వారికి ఒక బాబు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉన్న ఒక కుమారుడు కూడా మృతి చెందడంతో కుమార్తెలు అనాధలు అయ్యారు. పట్టణం లోఇటీవల కురుస్తున్న వర్షాలకు దోమలు బెడద ఎక్కువైంది. పట్టణంలో ఫాగింగ్ చేస్తూ మున్సిపాలిటీ వారు కాలువలకు బ్లీచింగ్ చల్లి పట్టణ చివర కాలనీలకు బ్లీచింగ్ చల్లకపోవటంతో డెంగ్యూ జ్వరాలు ప్రబలాని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి దోమల బెడద లేకుండా పాకింగ్ చేసి కాలువలపై బ్లీచింగ్ చల్లాలని కోరుతున్నారు.



మృతిచెందిన డాలు సింహమణి

నేడు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలులో సిపిఎం శిక్షణా తరగతులు ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరుగు తాయని సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.సభ్యులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శనివారం కందుకూరుకు చెందిన అప్పల మధు మనవడు, అప్పలవెంకట సత్య మహేంద్ర కుమార్ గుప్తా,సాయి మహాలక్ష్మిల ప్రథమ పుత్రుడు అప్పల వెంకట సత్య జత్విక్ రామ్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు,పండ్లు పంపిణీ చేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రకాశం జిల్లా కోశాధికారి రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. కొత్తూరి వెంకట సుధాకర్ రావు,మోదదుగు శ్రీనివాసరావు, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేత్రదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు :కుటుంబ సభ్యుడు హఠాన్మరణం పొందిన దుఃఖం లో ఉన్నప్పటికీ, అంతటి దుఃఖంలోనూ సామాజిక బాధ్యత మర్చిపోకుండా మతుడి నేత్రదానం తో ఇద్దరు అంధులకు చూపునిద్దామని నిర్ణయం తీసుకున్నారు. కందుకూరు మండలం కోవూరు గ్రామానికి చెందిన దారుకుమల్లి పాపిరెడ్డి (49) శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతిచెందాడు.ఆయన ఆశయం మేరకు నేత్రాలను దానం చేయాలని సంకల్పించిన కుటుంబ సభ్యులు కందుకూరు దివ్యాంగ సేవా కేంద్రాన్ని సంప్రదించారు.ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి రీసెర్చ్ సెంటర్ నేత్ర సేకరణ నిపుణులు పాపిరెడ్డి నేత్రం సేకరణ చేశారు. స్వచ్ఛంద సేవకులు చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా నేత్ర దానం పట్ల అవగాహన కలిగి ఉండడం గొప్ప విషయమన్నారు. పాపిరెడ్డి కుటుంబ సభ్యుల నిర్ణయం వల్ల ఇద్దరు అంధులకు చూపును ఇవ్వగ లిగారని, వీరి నిర్ణయంతో కార్నియా అంధత్వంతో బాధపడే లక్షలాది అభా గ్యులకు ఉపయోగ పడుతుందన్నారు.దాత సోదరుడు జగన్మోహన్ రెడ్డి ఉన్నారు.



పాపిరెడ్డి (ఫైల్)



బాధితులను పరామర్శిస్తున్న పొడపాటి సుధాకర్

టిడిపి కార్యకర్తలకు పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు

ఉలవపాడు దక్షిణ బైపాస్ రోడ్డులో గురువారం జరిగిన "కారు - ఆటో " యాక్సిడెంట్ లో అలగాయపాలెం యస్ సి కాలనీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బలమైన గాయాలు కావడంతో ఒంగోలు నగరంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రావినూతల లక్ష్మమ్మ , రావినూతల బేబీప్రసన్న , రావినూతల యలమందమ్మ లను ఉలవపాడు మండలం టిడిని ఇన్‌ఛార్జి పొడపాటి సుధాకర్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒంగోలు నగరంలోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని , త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు .కందుకూరు నియోజకవర్గం ఎమ్మెస్పీ పార్టీ ఇంచార్జ్ రావినూతల ముత్తు ,టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రావినూతల ఆశీర్వాదం , చెరుకూరి రవి , కరేటి గోపాల్ ఉన్నారు.

వెంకమరాజుకు సతీవియోగం



జొన్నలగడ్డ నర్మదా భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు



నర్మదా(ఫైల్)

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమ రాజుకు సతీ వియోగం కలిగింది. ఆయన సతీమణి జొన్నలగడ్డ నర్మదా(58) డెంగీతో శనివారం మృతి చెందారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం అంబేద్కర్ నగర్ బాలకృష్ణ కాలనీలో ఆమె భౌతిక కాయాన్ని అభిమానులు, పార్టీ సభ్యులు సందర్శనార్థం ఉంచారు. నాలుగు రోజులుగా జ్వరంతో ఉన్న ఆమెను నెల్లూరులోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు డెంగీ అని నిర్ధారణ చేసి చికిత్స చేస్తుండగా తెల్ల రక్త కణాలు పూర్తిగా తగ్గిపోవడంతో ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె భౌతిక కాయం పై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు.

కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, మూలె వెంగయ్య, మంగళ పుల్లయ్య, జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు ముత్యాల గురునాథం, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజ గోపాల్, గండవరపు శ్రీనివాసులు, పులిగండ్ల శ్రీరాములు, డాక్టర్లు ఎం.వి.రమణయ్య, అజయ్‌కుమార్, బి.రాజేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు, సిఐటియు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

నేత్ర దానం

బుచ్చిరెడ్డి పాళెం వాస్తవ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు సతీమణి జొన్నలగడ్డ నర్మదా శనివారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న సింహపురి దేహ సమర్పణ సంస్థ కన్వీనర్ పి.విజయ మృతురాలి కుటుంబ సభ్యులను సంప్రదించి దేహదానం చేయాలని కోరారు. సింహపురి దేహ సమర్పణ సంస్థ కన్వీనర్ పి.విజయ అభ్యర్థనపై ఆలోచన చేసిన మృతురాలి కుటుంబ సభ్యులు నేత్ర దానం చేసేందుకు అంగీకరించారు. ఈ సమాచారం ప్రభుత్వ వైద్యశాల కార్నియా రికవరీ నిపుణులు సునీల్‌కుమార్‌కు అందజేయడంతో మృతురాలి నేత్రాలను సేకరించి హైదరాబాదు, ఎల్‌వి ప్రసాద్ వైద్యశాలకు పంపించారు.





నర్మదా భౌతికాయంపై సిపిఎం జెండా కప్పుతున్న నాయకులు

క్షతగాత్రుడు మృతి

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని కోవూరు రోడ్డు సాయి నగర్‌లో నివాసముంటున్న చదలవాడ బాబు రజేంద్రప్రసాద్(బాబు) రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం మృతిచెందాడు. బాబు రాజేంద్ర ప్రసాద్ గురువారం శింగరాయకొండ నుంచి కందుకూరు బైక్‌పై వస్తు జాతీయ రహదారికి సిగ్నల్ గా పెట్టిన డ్రమ్ములకు మోటార్ బైకు ఢీకొట్టాడు. తీవ్ర గాయాలైన బాబు రాజేంద్రప్రసాద్‌ను కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించగా పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఒంగోలు కిమ్స్‌కు తరలించారు. డాక్టర్ల పరిక్షంచి పరిస్థితి ఆందోళ నకరంగా ఉందని తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రసాద్‌ను గుంటూరు తరలించారు. అక్కడ వైద్యులు వైద్యసేవలందించారు. బతికే పరిస్థితి కనిపించటం లేదని తీసుకు వెళ్ళమని చెప్పడంతో ఆక్సిజన్‌తో శుక్రవారం రాత్రి కందుకూరు ఏరియా వైద్యశాలకు తీసుకొచ్చారు. శనివారం బాబు మృతిచెందాడు. బాబు రాజేంద్రప్రసాద్ గతంలో కందుకూరు ప్రజాశక్తి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా చాల రోజులు పని చేశారు.కందుకూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగగా కంప్యూటర్ ఆపరేటర్ పని చేశారు.కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు శవ పరిక్ష నిర్వహించారు.



రాజేంద్రప్రసాద్ (ఫైల్)

రక్తదానం

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు లోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఒక పేషెట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఎబి పాజిటివ్ రక్తము అవసరం అని తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యుడు కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీసులో పని చేసే కందుకూరు పట్టణం జనార్ధన కాలనీకి చెందిన షేక్ హంజా వెంటనే స్పందించి కందుకూరు నుండి ఒంగోలు వెళ్లి రక్త దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు. అత్యవసర సమయంలో ఆదుకుని రక్తదానం చేసిన షేక్.హమ్జా గారికి పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతలు తెలియజేశారు.

పలుచోట్ల డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణలు



53,54 డివిజన్లలో..

ప్రజాశక్తి -నెల్లూరు :డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకటేశ్వర పురం సెంటర్లో ఉన్న జెండాను నగర కమిటీ సభ్యులు కె మణి ఆవిష్కరించారు. నగర కార్యదర్శి నరసింహ మాట్లాడారు. 53 ,54 డివిజన్లో పరిధిలో సుమారు 20 లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయని, ఇక్కడ గతంలో ప్రభుత్వ బ్యాంకు ఉండేదని గత వైసిపి ప్రభుత్వంలో ఆ ప్రభుత్వ బ్యాంకు వెంకటేశ్వర నుంచి స్టోన్ హౌస్ పేటకు తరలించార న్నారు. అప్పటినుంచి ఇక్కడ ప్రజలు బ్యాంకు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఒక్కసారి బ్యాంకు కు వెళ్లి రావాలంటే సుమారు వంద రూపాయలు ఖర్చవుతుందన్నారు వెంటనే బ్యాంకును తిరిగి ఇక్కడ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు రవి స్వామికి కమిటీ సభ్యులు సునీల్ నరసింహ సురేష్ మాజీ నాయకులు గడ్డం శ్రీనివాసులు నక్క వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు మూలం ప్రసాద్ పాల్గొన్నారు.

38 డివిజన్‌లో :డివైఎఫ్ఐ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా 38 వ డివిజన్ లో డివైఎఫ్ఐ పతకాన్ని రూరల్ సభ్యుడు దుష్యంత్‌ఎ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ సి పి యం కార్యదర్శి కొండా ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు యన్. మాల కొండయ్య, 38 వ డివిజన్ పార్టీ కార్యదర్శి వై. ఈశ్వరయ్య, పార్టీ సభ్యులు కె. ఏడుకొండలు, కె. రమణయ్య, పి. వెంకటేశ్వర్లు, ఏ. బాలాజి క్యాండిడేట్ సభ్యులు ఈ. మస్తానయ్య, టి. వెంకటేశ్వర్లు, ఈ. నాగరాజా. ఎ. ఏడుకొండలు, బి. వెంకట రమణయ్య సభ్యులు పాల్గొన్నారు.



38వ డివిజన్‌లో..



సహకార బ్యాంకు సేవలపై అవగాహన

ప్రజాశక్తి -గుడ్లూరు : సహకార కేంద్ర బ్యాంకు వారి సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు అధికారులు తెలిపారు.గుడ్లూరు లో ఉన్న సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కళా బృందం సభ్యులు సంభాషణలు ద్వారా రైతులకి వినిపించారు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని, కేంద్రం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న భీమపథకాల గురించి వివరించారు. వడ్డీ వ్యాపారుల కబంద హస్తాల్లో చిక్కుకుని నష్టపోవద్దని సూచించారు. గుడ్లూరు సొసైటీ బ్యాంకు అధ్యక్షులు దామా వెంకటేశ్వర్లు చెన్నారెడ్డి మహేష్ బ్యాంకు ప్రతినిధి కోటేశ్వరరావు కళాబంద సభ్యులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

బిట్రగుంట ఆలయం అభివృద్ధి

ప్రజాశక్తి-బిట్రగుంట

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం తర్వాత కావలి నియోజకవర్గంలో ఉన్న కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి అవుతుందని దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి అన్నారు. శనివారం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన చేశారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.జి.ఎఫ్, నిధులు ద్వారా దేవస్థానం తూర్పు దిశవ ధ్యానమందిరం నిర్మాణం, నూతన రథశాల నిర్మాణం, దాతల సహకారంతో దేవస్థానం ఉత్తర దిశవ కళ్యాణ మండపం, రెండు కోట్లు రూపాయలతో నిర్మాణం, రూ.80లక్షలతో తూర్పు వైపు రాతి మెట్లు, గోశాల నిర్మాణం, రూ.35 లక్షలతో దేవస్థానం తూర్పు భాగంలో కళ్యాణకట్ట నిర్మాణం, రూ.50లక్షల వ్యయంతో తూర్పు వైపున గురుత్మంతుని 30 అడుగుల విగ్రహం నిర్మాణం చేయడం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో దేవస్థానంలో జరగాల్సిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయడంతో ఆ పనులు ఇప్పుడు తమ ప్రభుత్వంలో వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఎంతో శక్తి గల దేవుడని ఆ వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద సేవ చేసుకునే భాగ్యం కల్పించినందుకు ఆ దేవుడికి వేలాది వందనాలు తెలియజేస్తున్నామన్నారు. ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తమను, ఎంపి వేమిరెడ్డి దంపతులను నిద్రపోనివ్వకుండా నిధులు తీసుకువచ్చి ఈరోజు ఈ అభివృద్ధి పనులకు తమతో శంకుస్థాపన చేయించడం తమ భాగ్యమన్నారు. ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని, దేవాలయం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు రాయి విజయ్‌యాదవ్, దేవాదాయ శాఖ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కావలి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయంతో కావలి మాజీ ఎంఎల్ఎ, కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి సారథ్యంలో స్థానిక 11వ వార్డు అంబేద్కర్ నగర్‌లో మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 11వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జ్ ఆత్మకూరు రాజేష్ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, కనమర్ల పూర్ణనారాయణ, నాయకులు షేక్ ష్యామాల్ హమీద్, మండలి కృష్ణారావు, వానపల్లి ప్రభాకర్ రెడ్డి, సుందర దయాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చెన్ను ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ యువజన అధ్యక్షులు చైతన్య, మైనంపాటి జగదీష్, జనమద్దుల పద్మనాభరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, నాగా చారి, యువ నాయకులు షేక్.ఫార్రూ, ఖాజా, కలవకూరి శ్రీనివాసులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో శనివారం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కావలి మాజీ ఎంఎల్ఎ, వైసిపి కావలి ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన శనివారం మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులు విశ్వనాథరావుపేట ఎంపిటిసి సభ్యులు ఎకె సుందర్ రాజ్, వైసిపి నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గోమతం రాజ్ కుమార్, ఎండ్లూరి తిరుపతి, పిరిగ బుజ్జమ్మ, నెల్లూరు శివారెడ్డి, దుంప రమేష్ రెడ్డి, ఒంగోలు నాగరాజు, కొణిదల వంశీ, గోమతం సాయిగణేష్, ఎండ్లూరి శ్రీనివాసులు, గున్న బాలాజీ, కొట్టే మణికంఠ, పగడాల తేజ, ఎస్.కె.సలీం, ఎస్.కె ఖాదర్ భాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో గ్రంథాలయం



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని శాఖా గ్రంథాలయం కొద్దికాలం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందోనని అక్కడకు నిరంతరం వచ్చే పాఠకులు పత్రికా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠకులు మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి శిథిలావస్థలోనే ఉండడం వల్ల, అక్కడకు వచ్చేటువంటి వివిధ రకాల పత్రికలు, వివిధ రకాల పుస్తకాలు చదువుటకు వచ్చే వారంతా ఆరుబయట ఎండలో కూర్చొని చదువుకోవాల్సి వస్తుందని అంతేకాకుండా దీనికి పక్కనే పశువుల ఆసుపత్రి రూము ఏర్పాటు చేసి ఉన్నదని, ఇటీవల మొంథా తుపాన్ ప్రభావంతో బిల్డింగ్ పూర్తిగా దెబ్బతిని ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని భయంగా ఉందని పశువుల వైద్యశాలకు వచ్చే రైతులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడ పనిచేసే గ్రంథాలయ లైబ్రేరియన్ శ్రీనివాసరాజు మంగళ, బుధ గురువారాల్లో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని మిగతా వారాలలో ఆత్మకూరులో ఆయనే విధులను నిర్వహిస్తున్నట్లు, కావున ఈ విషయాన్ని గమనించి నిరంతరం లైబ్రరీ కొనసాగేలా పర్మినెంట్ లైబ్రేరియన్ నియమించాలని, అదేవిధంగా ఇక్కడ ఉండేటువంటి పశువుల హాస్పిటల్‌లో ఇన్‌ఛార్జ్ చిరమణ డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారని, డాక్టర్ లేక రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఈ రెండిటి విషయాలను గమనించి, ఆ బిల్డింగ్‌లోని సిబ్బందిని వేరే చోటికి మార్చడం లేక నూతన భవనాన్ని నిర్మించడం చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి విన్నవించుకుంటున్నారు.

విషసర్పాలకు నిలయం క్రీడామైదానం



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన క్రీడా మైదానం కంప చెట్లతో, మురికి నీటితో, పందుల స్వైర విహారంతో విషసర్పాలకు నిలయమై ఉందని అక్కడ చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలకు ఉపయోగకరంగా ఉన్న ప్రభుత్వ ఆటస్థలం గ్రౌండ్ మొత్తం కంప తుమ్మ చెట్లతో, గ్రామంలోని నీరంతా ఆ ప్రదేశంలోకి వెళ్లి, ఆయా ప్రదేశాల్లో దగ్గరలో ఉన్న గృహాలలోని చెత్తాచెదారం అంతా పంచాయతీ వారు రోజు చెత్త సేకరించకపోవడం వల్ల, అదంతా ఆ గ్రౌండ్లో వేయడం వల్ల అక్కడ అంతా మురికి దిబ్బలా మారి, స్కూల్ పిల్లలకు ఉపయోగకరంగా ఉన్న క్రీడా మైదానం మొత్తం మురికి కూపంలా మారిపోయిందని పలువురు పూర్వవిద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు నాయకులు గమనించి క్రీడలకు ఉపయోగించాల్సిన మైదానాన్ని బాగు చేయాలని వేడుకుంటున్నారు.



మాట్లాడుతున్న సిఐ గంగాధర్

వందేమాతరం గేయం గర్వకారణం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణ నినాదంగా వందేమాతర గీతం ఉపయోగపడిందని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్రీ భారతి సంగీతం నృత్య విద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ గంగాధర్, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ హారికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ బంకించంద్ర చటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణ నినాదంగా ఉపయోగపడిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించిందని తెలియజేశారు. కార్యక్రమంలో నృత్య విద్యాలయ నిర్వాహకులు అపర్ణ, చక్రవర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఆర్‌సిలో గళమెత్తిన ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి

నెల్లూరు జెడ్‌పి కార్యాలయంలో శనివారం కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన జరిగిన డిఆర్‌సి సమావేశంలో కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి గళమెత్తారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎం.డి.ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, తదితర శాసనసభ్యులు పాల్గొన్నారు. ప్రధానంగా ఈ సమావేశంలో అగ్రికల్చర్ ఇరిగేషన్‌పై సమగ్ర చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మొంథా తుపాను ప్రభావం వల్ల కావలి నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని ప్రస్తావించారు. జిల్లా మొత్తంగా చూసుకుంటే కావలి నియోజక వర్గంలో అత్యధికంగా వర్షపాతం నమోదైందని, మెట్ట ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో నారుమడులు వేసి, విత్తనాలు చల్లిన రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులందరినీ ఆదుకునేందుకు సబ్సిడీతో విత్తనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో రబీ సీజన్ నడుస్తుంటే నెల్లూరు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌గా గుర్తిస్తున్నామని, ఈ వ్యత్యాసం వల్ల ధాన్యం కొనుగోలు సమయంలో జాప్యం జరుగుతుందన్నారు. గత రబీ సీజన్లో నెల్లూరు జిల్లాలో కొనుగోలు లేకపోవడంతో పుట్టికి రూ.5వేల చొప్పున రైతు నష్టపోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఇకపై అలా జరగకుండా రబీ ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలోనే ఖరీఫ్ పంటను కొను గోలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ డి.ఆర్.సి. సమావేశంలోనే నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు తుపాను వల్ల పశువులు మృతి చెందాయని, ఆ నష్ట పరిహారం కూడా బాధితులకు అందేలా చూడాలని కోరారు. కావలి మండలంలోని పెద్దపట్టపుపాలెం, తుమ్మలపెంట పట్టపు పాలెం, వేంకటేశ్వరపురం, లక్ష్మీపురం, తాళ్లపాలెం గ్రామాల్లో ఇళ్ల పట్టాల సమస్యల ఇంకా పరిష్కారం కాలేదన్నారు. అర్హులైన కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఎంఎల్ఎ కోరారు. కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం తాటిచెట్లపాలెం గ్రామంలో మత్స్యకారులకు రక్షణ గోడ (రైటైనింగ్ వాల్) నిర్మించాల్సిన అవసరాన్ని ఆయన సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. తుపాన్లు, భారీ అలల కారణంగా గ్రామం తీరప్రాంతంలో మత్స్యకారుల ఇళ్లు, పడవలు, మత్స్య సంపదకు ఎప్పటికప్పుడు నష్టం వాటిల్లుతుందని వివరించారు. సున్నపుబట్టి అల్లూరు క్రాస్‌రోడ్ వద్ద 6 లైన్ నేషనల్ హైవేపై నిర్మించిన బ్రిడ్జీ ప్రస్తుతం వన్‌వే విధానంలో నడుస్తోందన్నారు. దాంతో నేషనల్ హైవే మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దానివల్ల రోజువారీ ప్రయాణికులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. హైవే అథారిటీతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వన్‌వే సమస్యను పరిష్కరించి, రెండు దారుల రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

పనిగంటల పెంపు విధానం సరికాదు..

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ పనిగంటలను పెంచడం సరికాదని, బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్చేందుకు మంత్రిమండలి తీర్మానం చేయడం దారుణమని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.సుందరరామ రాజు విమర్శించారు. శనివారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి. సుందరరామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు 23, 24 తేదీలలో విశాఖపట్నంలోని కుర్మనపాలెం ఆవాస్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశాల్లో ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులకు గతంలో ఉన్న 8 గంటల పని విధానాన్ని 10గంటలకు పెంచుతూ మంత్రి మండలి తీర్మానం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబడుతున్నామన్నారు. 1990 లలో బ్రిటీష్ ప్రభుత్వంపై పెద్దఎత్తున ఆందోళన చేసి 8 గంటల పని విధానాన్ని, మెటర్నిటీ హాలిడేస్ సాధించుకున్న చరిత్ర ఉందన్నారు. ఇప్పుడు మళ్ళీ 10గంటలు పనిని పెంచడం, భవిష్యత్తులో అది 12 గంటలకు కూడా పెరిగే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. కార్మిక చట్టాలను పాలిష్ చేసి, వాటికి వ్యతిరేకమైన పద్ధతులు అవలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న బిజెపితోపాటు ప్రాంతీయ పార్టీలు కూడా అధికార, ప్రతిపక్షంలో ఉండి కార్మికులపై ఈ విధానాన్ని బలవంతంగా రుద్దుతున్నాయని ధ్వజమెత్తారు. జిఎస్‌టి పేరుతో ఉత్సవాలు మొదలుపెట్టారని విమర్శించారు. అమెరికా లాంటి దేశంలో 3శాతం కంటే తక్కువగా ఉన్న జిఎస్‌టిని భారత్‌లో కాగితం, కోడిగుడ్లు, మెడికల్ వంటి నిత్యావసరాలపై కూడా 28 శాతం నుండి 32శాతం వరకు పెంచారని, కొంచెం తగ్గించామని చెప్పడం సరికాదన్నారు. అలాగే, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.40కి తగ్గిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చి, ఇప్పుడు ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తే 'బండి, బజ్జీలు నడిపే వారందరూ ఉద్యోగులు కాదా' అని కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా మాట్లాడుతోందని మండిపడ్డారు. జిల్లాలో కరేడు భూముల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును కూడా ఆయన తప్పుబట్టారు. రైతుల నుండి భూములు తీసుకుని, రాజకీయ నాయకుల అండదండలతో కంపెనీలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. భూములు ఇచ్చినవారికి సరైన పరిహారం ఇవ్వకుండా, న్యాయం చేయాల్సిన వారు అధికారులతో కలిసి పబ్బం గడుపుకుంటున్నారని సుందర రామరాజు విమర్శించారు. కార్యక్రమంలో ఎ.ఐ.ఎఫ్.బి. రాష్ట్ర కార్యదర్శి టి.రామ చంద్రయ్య, ఎ.ఐ.ఎఫ్.బి. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు, టియుసిసి జిల్లా కన్వీనర్ కావలి ఏసు, తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజూ 'టీచ్ టూల్ ట్రైనింగ్'

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా ఉన్నత పాఠశాల బీసీ కాలనీలో రెండోరోజు శనివారం టీచ్ టూల్ ట్రైనింగ్‌ను నిర్వహించారు. అందులో భాగంగా ఈ కార్యక్రమంలో టీచ్ టూల్ కోర్స్ డైరెక్టర్ ఎంఇఒ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ అబ్జర్వేషన్ షీట్‌లోని 7, 8, 9 అంశాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





నీతిసూక్తులు వల్లిస్తున్న ఎంఇఒ శ్రీనివాసులు

పాఠశాలలో ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : గండిపాలెం జిల్లా ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం పాఠశాలకు ప్రార్థన సమయానికి ఆయన చేరుకొని విద్యార్థులకు నీతి సూక్తులు వర్ణించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మార్చిలో జరుగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల పరీక్ష కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత గండిపాలెం పాఠశాల ఎపిఆర్ఎస్ గండిపాలెం పాఠశాలలను సందర్శించామన్నారు. అనంతరం పాఠశాలలలోని అన్ని తరగతి గదులలో లైటింగ్, వెంటిలేషన్, బెంచీలు, తరగతి గదుల ఫ్లోరింగ్, మంచినీటి సదుపాయం, ఎలక్ట్రిఫికేషన్, విద్యార్థుల కెపాసిటీ మొదలగు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు సరిగా ఉన్నావా.. లేవా.. అని పరిశీలించి పాఠశాల అన్నిరికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీంద్ర, ఎపిఆర్ఎస్ గండిపాలెం ప్రిన్సిపాల్ షేక్ గఫూర్‌ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిజెఐపై దాడి నిందితుడిపై చర్యలేవీ..?

- దళిత సంఘర్షణ సమితి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న నాయకులు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్. గవాయ్‌పై చెప్పుతో దాడిచేసిన వారిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ సిజెఐ బిఆర్ గవాయ్‌పై చెప్పుతో దాడిచేసిన రాకేష్ శర్మ అనే అతన్ని బిజెపి ప్రభుత్వం కాపాడటం, ప్రధాన న్యాయమూర్తిపై విచక్షణ రహితంగా చెప్పుతో దాడి చేయడం భారత ప్రజలకు అవమానకరమని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకొని పోతుందని చెప్పి, అమిత్‌షా అరెస్టుకు అడ్డుపడటం దళితులను అవమానించడమే అని తెలిపారు. అధికారం ఉందని అమిత్‌షా విర్రవీగుతూ, దళితులపైన, గిరిజనులపైన పెద్ద దాడి జరిగితే దాడి చేసిన వారిని సమర్థించడం శిక్షించకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. ఈ విధంగా న్యాయమూర్తులను అవమానించినట్లు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఖండించక పోవడం దళితులను అవమానించి నట్టే అన్నారు. ఇప్పటికైనా భారతదేశంలోని ఉద్యమాలను గౌరవించి, రాకేష్‌శర్మను అరెస్టుచేసి, న్యాయ మూర్తులకు న్యాయం జరుగుతుందని అనిపించాలన్నారు. 17న జరిగే నిరసన ర్యాలీ జయప్రదం చేయాలని, రాకేష్‌శర్మను అరెస్టు చేయాలని కోరారు. దళిత నాయకులు నరసింహారావు, జరుగుమల్లి విజయరత్నం, శ్రీను, బి.శ్రీను, జెడ్డా వాసు, బాలకృష్ణ, రమణయ్య, విద్యార్థి నాయకుడు సతీష్, యువకులు పాల్గొన్నారు.



వాహనాల తనిఖీలు చేపడుతున్న పోలీసులు

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై డిసిపల్లి టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ శ్రీనివాసరావు వాహనాలను తనిఖీ చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడుపువారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆదరణ కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట

భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో గుడ్లూరు మండలం చేవూరు వాస్తవ్యులు సమాధి తిరుపతి 11వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు రూ.15వేల విలువైన ఫ్రిజ్, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆదరణకేంద్రం డైరెక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ సమాధి సురేష్ వారి సోదరులు గత సంవత్సరం కూడా ఆదరణ కేంద్రానికి సహాయం చేశారని, తన తండ్రి వర్ధంతిని ఆదరణ కేంద్రంలో అనాథల మధ్య చేయడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో తిరుపతి కుమారులు సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, కోడలు పద్మ, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల ఆటల పోటీలు

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్శిటీ కాలేజీ కావలిలో అంతర్ కళాశాలల మహిళల పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. పోటీలలో సుమారుగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిఒక్క మ్యాచ్ ఫైనల్ మ్యాచ్ లాగా హోరాహోరీగా కొనసాగాయి. వాలీబాల్ విన్నర్స్‌గా జవహర్ భారతి, రన్నర్స్ అలెక్సా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వెంకటాచలం, బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్ జవహర్ భారతి, రన్నర్స్ అలెక్సా కాలేజ్, హ్యాండ్బల్ విన్నర్స్ జెబి, రన్నర్స్ అలెక్సా కాలేజ్, కోకో విన్నర్స్ డీకే డబ్ల్యూ, రన్నర్స్ జె బి, చెస్ విన్నర్స్ శ్రీ చైతన్య కావలి, రన్నర్స్ డాక్టర్ ఎస్ఆర్‌జెడి ఆత్మకూరను, టెన్నిస్ సింగిల్స్ విన్నర్స్ వి ఎస్ యు కావలి, రన్నర్స్ జేబీ, డబుల్స్ విన్నర్స్ శ్రీ సాయి కాలేజ్ కావలి, రన్నర్స్ జె బి, థగ్ ఆఫ్ వార్ విన్నర్స్ డిఆర్‌డబ్ల్యు, రన్నర్స్ డీకేడబ్ల్యూ, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ విన్నర్స్ జె బి, రన్నర్స్ విఎస్‌యు కాలేజ్ కావలి, డబుల్స్ విన్నర్ జేబీ కావలి, రన్నర్ డి ఆర్ డబ్ల్యు గూడూర్, యోగ విన్నర్స్ జెనెక్స్ విజన్ నెల్లూరు, రన్నర్స్ డీకేడబ్ల్యు అని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు, అబ్జర్వర్ అమ్మాజీ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, సి.మామిళ్ల వెంకటేశ్వర్లు రవీంద్రబాబు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ విజయకళ, తిరుపాలు, శ్రీనివాసులు, బాబు, రవి, శివ, బ్రహ్మయ్య, అజయ్‌కుమార్ పాల్గొన్నారు. గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ జవహర్ భారతి కైవసం చేసుకున్నారు.





కృత్రిమ గర్భధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కావలి

పశుపోషకులు పశువులకు శూడి పరీక్షలపై అవగాహన పెంచుకొని సకాలంలో కృత్రిమ గర్భధారణ వ్యాక్సిన్‌ను పశువులకు వేయించుకోవాలని గౌరవరం వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు తెలిపారు. గౌరవరం పశు వైద్యశాలలో గేదెలకు సూడి పరీక్షలు చేశారు. మూడు నెలల తర్వాత గేదెలను పరీక్షించే నిమిత్తం మళ్లీ వైద్యశాలకు తోలుకొని రావాలన్నారు. ఈ సీజన్‌లో వచ్చే పచ్చిక దొమ్మవ్యాధి నివారణకు టీకాలు వేయిస్తున్నారని, పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి పశువైద్యశాల అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు ఎం.మాల కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు పశు సంపదను సంరక్షించుకొని, సీజనల్ పశువ్యాధులకు నివారణ టీకాలు వేయించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో పశు పోషకులు, రైతులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి రాజీలేని పోరాటం

ప్రజాశక్తి-నెల్లూరు

చింతారెడ్డిపాలెం జంక్షన్ ప్రాంతంలోని జాతీయ రహదారికి అనుసంధానంగా అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలంటూ రాజకీయ పార్టీలకు అతీతంగా చేస్తున్న పోరాటం ఉధృతం అవుతుంది. గడిచిన 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాంచాలని, బ్రిడ్జి లేని కారణంగా నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు చితికిపోతున్నాయంటూ సమస్య తీవ్రను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా ఖాయం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం అయితే తమకు గుర్తింపు రాదని భావించిన కొందరు పాలకులు ఎన్‌హెచ్ అధికారులకు మాయమాటలు చెప్పి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినా దానిని మరో ప్రాంతానికి మార్పించడంలో సఫలం అయ్యారు. ఈ క్రమంలో చింతారెడ్డిపాళెం జంక్షన్‌లో రోడ్డు ప్రమాదాలు సంఖ్య పెరగటం, నెలకు ఇద్దరు.. ముగ్గురు.. మృత్యువాత పడటం, మరి కొంతమంది వైకల్యం చెందడం వంటి ఘటనలు ఎక్కువ కావడం, ప్రమాద తీవ్ర పెరగటం వల్ల రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక నాయకులు, ప్రజలు, మేధావులు అందరూ కలిసి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం సాధన కమిటీగా ఏర్పడి ప్రభుత్వం నుంచి ఈ ప్రాంతంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు వచ్చే వరకు రాజీలేని పోరాటాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా నిరసన కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా వైసిపి నాయకుల పిలుపుమేరకు ఆ పార్టీ శ్రేణులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేపడుతున్నారు. స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకోని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతర గీతాన్ని ఆలపించారు. కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గతంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సమయంలో అధికారులు, నాయకులు చేసిన హామీలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనెఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రిలే దీక్షలు నిర్వహిస్తున్నారు. నగరంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించడం, అధికారులు దాడులు చేసే సమయంలో సబ్ రిజిస్ట్రార్, పలువురు అధికారులు సెలవుపై వెళ్లడం పలు విమర్శలకు దారితీస్తోంది. నగరంలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని పలు డివిజన్లలో డివైఎఫ్ఐ జెండాలు ఆవిష్కరణలు చేశారు.

వీక్షణం

ఇష్టారాజ్యంగా సిమెంటు రోడ్డు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని జల్లివారివీధిలో నూతనంగా సిమెంట్ రోడ్డు నిర్మాణం సైడ్ కాలువలకు ఏమాత్రం స్థలాన్ని కేటాయించకుండా, వదలకుండా లేకుండానే, వేయడం జరిగిందని అక్కడ నివసిస్తున్న పలువురు అసహనానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వీధిలో సుమారు ఎంతోకాలం నుండి సైడ్ కాలువలు సమస్య ఏర్పడి, చిన్నపాటి వర్షం కురిసినప్పుడల్లా, అగసాట్లు పడి వివాదాలు ఏర్పడినట్లు, ఆ వీధిలో ముఖ్యంగా చేనేత పని చేసుకుని జీవనం కొనసాగిస్తూ ఉంటామని, రోడ్లపై నీళ్లు వచ్చినప్పుడల్లా వివాదాలు నెలకొంటూ ఉంటాయని, మళ్లీ అవి పునరావృతం అయ్యే అవకాశం ఈ రోడ్డు వేయడం వల్ల జరుగుతుందన్నారు. ఎలాంటి ముందస్తు ఆలోచనలు దూరపు ఆలోచనలు లేకుండా ఇష్టారాజ్యంగా రోడ్లు వేయటం ఏమిటని, బయటికి ఒక చుక్క కూడా నీరు రాకూడదని ఇటీవల రెండు రోజుల క్రితం గొడవలు సైతం జరిగాయని, రోడ్డు వేసేటప్పుడు కనీసం ఆ విధులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని, రోడ్లు వేసి ఉంటే బాగుండేదని, అదేవిధంగా ఆ వీధిలో ఎన్నో ప్రభుత్వాలు మారిన ఇంత కాలానికి ఒక రోడ్డు వేశారని, ఈ వీధిలో ఒక స్తంభం, వీధిలైట్లు వేసే నాథుడు లేడని, పంచాయతీ ఎలక్షన్లో ఓట్ల కోసం ఆ వీధిలో ఎవరో ఒకరిని మాయమాటలు చెప్పి, ఓట్లు వేయించుకోవడమే తప్ప, సమస్యలపై ఎలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకొని తమ సమస్యలు పరిష్కారం చేయలేదని, లోలోన మదన పడుతున్నారు. ఇకనైనా ఈ విషయాలన్నీ గుర్తుచుకొని, సైడ్ కాలవలు ఓ రెండు స్తంభాలు వేస్తే, అంధకారంలో నుంచి బయట పడతామని పత్రికాముఖంగ తెలియజేశారు.



సైడ్ కాలువలు లేకుండా ఇష్టారాజ్యంగా రోడ్లు వేస్తున్న దృశ్యం (ఫైల్)

In the Court of the III rd Addl. District Judge : Nellore.

Appeal Suit No. 164 / 2023

Between :-

1. Vellu Venkata Ratnam and others - Appellants / Plaintiffs

Vs

1. Mandadi Venkateswarlu and 6 others - Respondents / Defendants

Notice to 2nd Respondent / Defendant

To,
Mandadi Peda Ramanaiah,
S/o **China Venkata Swamy,**
R/o D.No.19, Kothapeta Village,
Duttaluru Mandal, SPSR Nellore District.

యీ నెంబరున అప్పిలెంట్లు ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టువారు O.S.No. 67/2019 నెంబరున దావాలో జారీ చేసిన జడ్జిమెంట్ ఉత్తర్వులను సెటసైడ్ జరిపించమని కోరుచూ అప్పీలు A.S.No. 164/2023 దావా దాఖలు చేసుకున్నందున, సదరు అప్పీలు దావాలో 2nd Respondent / Defendant కు నోటీసు నిమిత్తం **తే26-11-2025ది** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ పోట్లూరు శ్రీనివాసులు, బి.ఎస్‌సి., బి.ఎల్.,
అప్పిలెంట్స్ తరపు న్యాయవాది,
కావలి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 16/2016

O.S.No. 46/2014

కంద్రెగుల సూర్య ప్రకాశ రావు - DHR / వాది

Vs

మానికొండ నాగేశ్వర రావు - JDR / ప్రతివాది

టు,
మానికొండ నాగేశ్వర రావు, తండ్రి **కోటయ్య,** కూనిపాలెం @ శామీరపాలెం, వలేటివారిపాలెం మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.

పై తెలిపిన DHR మీ మీద సదరు E.P. అమౌంట్ వసూలు నిమిత్తం పై నెంబరు E.P. ని దాఖలు చేసినందున సదరు పిటీషనరు పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైనా ఉన్నయెడల మీరు స్వయంగా గాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గాని సదరు పిటీషను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే.11-11-2025 దికి** వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేది యందు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై పిటీషనును తీర్మానించెదరు.


వాయిదా : 11-11-2025

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి. గోపాలకృష్ణమూర్తి
అడ్వకేటు, కందుకూరు.

ఎరువుల దిగుమతిలో కృష్ణపట్నం పోర్ట్ రికార్డ్

-2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు దిగుమతి

ప్రజాశక్తి-ముత్తుకూరు



ఐదు నౌకల్లో 2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ది గుమతి చేసి అదాని కృష్ణ పట్నం పోర్ట్ లిమిటెడ్ రికార్డ్ సృష్టించింది. వివరాలలోకి వెళితే..అదాని పోర్ట్స్, సెజ్ లిమిటెడ్ అదానీ కృష్ణపట్నం పోర్ట్ లి మిటెడ్ మొత్తం 2,23,419 మెట్రిక్ టన్నుల (ఎంటి) సరుకుతో ఏకకాలంలో ఐదు నౌకలను నుంచి ఎరువుల ను సమర్థవంతంగా దిగుమతి చేసుకుంది. రవాణా చేయడం ద్వారా ఓ మైలురాయి కార్యాచరణ ఘనతను సాధించింది. ఈ ముఖ్యమైన విజయం ఎకెపిఎల్ అ ధునాతన మౌలిక సదుపా యాలను, భారతదేశ వ్యవసాయ సరఫరా గొలుసును బలోపేతం చేయడం లో కృష్ణపట్నం పోర్టు కీలక పాత్ర పోషించింది. ముఖ్య మైన వ్యవసాయ సరుకుల మొత్తం పరిమాణాన్ని వివి ధ గోడౌన్లలోకి వేగంగా దించి, రైలు రేక్లు తో పాటు రహ దారి రవాణా దేశవ్యాప్తంగా వ్యవసాయ ప్రాం తాలకు పంపారు. ఎకెపిఎల్ అత్యాధునిక ఆటోమేటెడ్ ఫెర్టిలైజర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ నౌకలకు శీఘ్ర టర్నరౌండ్ సమయాలను నిర్ధారించింది. ఎరువులు రైతులకు వెంట నే చేరుకోవడానికి వీలు కల్పించింది. ఒడిశా ఉన్నతమైన రైలు రహదారి అనుసంధానం ద్వారా దేశవ్యా ప్తంగా పంపిణీని మరింత సులభతరం చేసింది. వ్యవసాయ సమాజాన్ని శక్తివంతం చేయడా ని కి భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే పట్టిన కార్యక్రమాలకు మద్దతు ఇచ్చింది. ఈ సందర్భం గా అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ మాట్లాడుతూ, "ఒకే ఆపరేషన్లో ఐదు నౌకలలో రెండు లక్షల టన్నులకు పైగా ఎరువుల ను విజయవంతంగా నిర్వహిం చడం గర్వంగా ఉందన్నా రు. ఇది తమ అధునాతన మౌలిక సదుపాయాల సమ ర్థత, వ్యవసాయ రంగం పట్ల తమ అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. అదాని కృష్ణప ట్నం నౌకాశ్రయం వద్ద, రైతులకు అవసరమైన వ్యవసా య ఎరువుల దిగుమతులను సకాలంలో, స మర్థవంతంగా రవాణ చేయడంపై తాము ప్రత్యేక దృష్టి సా రించినట్లు పేర్కొన్నారు. ఇది వ్యవసాయ సమాజంలో స్థిరమైన వృద్ధిని పెంచుతుంద ని తెలిపారు. ఈ విజయం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగు ణంగా, దేశానికి మద్దతు ఇచ్చే సరఫరా గొ లుసును బలోపేతం చేయడానికి కొనసా గుతున్న తమ ప్రయత్నాలను సూచిస్తుం దన్నారు. భారతదేశ తూర్పు తీరంలో ఎరువుల దిగుమతులు, రవాణ కీల కమైన కేంద్రంగా ఎకెపిఎల్ తన స్థానాన్ని బలోపేతం చేస్తూనే ఉంటుందని, వ్యవసాయ ఉత్పాదకతను పెంచ డంలో, గ్రామీణా భివృద్ధిని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని తెలిపారు.

సాంకేతిక ఆధారిత ఉపాధి ఫలితాలు మెరుగుపరచాలి

ప్రజాశక్తి-కోవూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీచ్ టూల్ కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని స్థానిక జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించారు.ఈ సందర్భంలో మండల విద్యాశాఖ అధికారి2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక ఆధారిత ఉపాధి ఫలితాలు మెరుగుపరచడం కాలానుగుణ అవసరమని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం పలు డిజిటల్ విద్యా టూల్స్, బోధనఅభ్యసనకు ఉపయోగపడే ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్, ఇంటరాక్టివ్ లెర్నింగ్ సాధనాలు పాఠశాలలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఈ ఆధునిక సాధనాల వినియోగంతో పాఠశాలల్లో బోధన విధానాలు సులభతరం అవుతాయని, విద్యా నాణ్యతను పెంచడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచన, సృజనాత్మకత పెంపొందేలా ఉపాధ్యాయులు మరింత చొరవ తీసుకోవాలని సూచించారు. సమకాలీన నాణ్యతతో బోధన జరుగుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానో పాధ్యాయులు, సీఆర్ఎంటీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కనకదాసు జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం: కనకదాసు జయంతి ఉత్సవం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎస్.ఆర్ శంకరన్ భవనంలో జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ విజయ కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనకదాసు కర్ణాటకలోని హవేరి జిల్లా, బాడా గ్రామంలో 1509 - 1609 మధ్యకాలంలో చెందినవారన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ ,సాధికారత అధికారి పి వెంకటలక్ష్మమ్మ, జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలో ఇల్లు కూల్చివేత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టిన ఇంటిని శనివారం ప్రభుత్వ అధికార యంత్రాంగం కూల్చి వేసింది. ఈ సందర్భంగా ఘటనా స్థలిలో ఒకింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాలిలా వున్నాయి. మండలంలోని తోటపల్లి పంచాయతీ దక్కిలివారిపాలెం గ్రామానికి చెందిన మీదూరు శీనయ్య, దారా విజయ్ కుమార్ లు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇంటిని అధికారులు కూల్చి వేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన ఇంటి నిర్మాణాన్ని తొలగించాలంటూ పంచాయతీ 6వ వార్డు సభ్యులు, గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు చేపట్టిన విచారణలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇంటిని నిర్మించినట్లు నిర్ధారణ అయిందని, దాంతో ఇంటిని కూల్చి వేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ మేరకు రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల పర్యవేక్షణలో శనివారం ఉదయం మూడు జేసిబిలతో ఇంటి ని కూల్చి వేశారు. కేవలం రాజకీయ క క్షలతోనే తమ ఇంటిని కూల్చివేశారని బాధితులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చో టు చేసుకోకుండాగట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు అయింది. ఏదేమైనా ఇంటి కూల్చివేత ఘటనపై విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



జాతీయ సైన్స్ డ్రామా పోటీలలో అత్యద్భుతంగా రాణిం చి రాష్ట్ర స్థాయిలో వరిగొండ హైస్కూల్ విద్యార్థులు మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వివరాల్లోకి వెళి తే... ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జాతీయ స్థా యి సైన్స్ డ్రామా పో టీలు జరిగాయి. రైతు కష్టాలకు ఆ త్మహత్యలు పరిష్కారం కాదని స్మార్ట్ గా ఆలోచిస్తే రైతు అభివృద్ధి పథంలో పయనిస్తాడు అనే కథాంశంతో ప్రద ర్శించిన ఈ పోటీలలో రాష్ట్రంలోని 24 జిల్లాలతో పాటు తోటపల్లిగూడూరు మండలం, వరిగొండ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల సైన్స్ , బయాలజీ టీచరు శ్రీనివాసులు రెడ్డి, వి ద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన రైతే రా జు -స్మార్ట్ టె క్నాలజీ తో "అనే సైన్స్ డ్రామాలో వ రిగొండ హైస్కూల్ విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి 24 జిల్లా ల పోటీని తట్టుకొని తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఎస్.ఇ. ఆర్.టి డైరెక్టర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బహుమతి అందుకున్నారు. ఆచార్య నాగార్జు న యూనివర్సిటీలో జరిగిన జాతీయ సైన్స్ డ్రామా పో టీలలో విజయం సాధించి మూడో స్థానాన్ని సాధించిన వరిగొండ హైస్కూల్ విద్యార్థులను, వారిని ప్రో త్సహించి న బయాలజీ టీచర్ శ్రీనివాసులు రెడ్డిని జిల్లా విద్యాశా ఖ అధికారి డాక్టర్ రాజా బాలాజీ రావు, జిల్లా సైన్స్ ఆఫీ సర్ శివారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర బాబు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయిల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవాలని పలువురు ఆకాం క్షించారు.

కొనసాగుతున్న నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-ముత్తుకూరు



నిరసనలు తెలుపుతున్న దృశ్యం

అవినీతికి అడ్డాగా మారిన ఏ టి ఎస్ సెంటర్(ప్రణీత్ ఆథరైజ్డ్ టెస్టింగ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్) ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి మారు బోయిన రాజా డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధంతో ఏ టిఎస్ సెంటర్ వద్ద జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో రవాణా రంగం కార్మికులపై ఆర్థిక భారం మోపే ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టమ్ సెంటర్ ను రద్దు చేయాలని చేపట్టిన 24 గంటలు నిరసన కార్యక్రమం శనివారం ఉదయం 11 గంటలకు ముగిసింది. నిరసన శిబిరం వద్ద నుండి ఏటిఎస్ గేట్ వరకు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ముగింపు నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి మారుబోయిన మాట్లాడారు. ఏటిఎస్ సెంటర్ అక్రమాలకు, దళారి పాత్రకు కేంద్ర బిందువుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రవాణా రంగం కార్మికులను దోచుకుంటున్న ఈ సెంటర్ కొనసాగితే భవిష్యత్తులో కార్మిక కుటుంబాలు వీధిన పడతాయని జిల్లా కార్యదర్శి అన్నారు. ఏ టి ఎస్ సెంటర్ ను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. వాహనాలకు ఫిట్నెస్ చేయించుకునేందుకు తీసుకున్న చలానా క్రమంలో సమయానికి వాహనదారులు రాకపోతే 15 రోజులు వరకు అవకాశం కల్పిస్తామని ఏ టి ఎస్ సెంటర్ యాజమాన్యం చెబుతున్నప్పటికీ నమ్మకంగా లేదన్నారు. 15 రోజుల వరకు గడువు ఉంటుందని లిఖితపూర్వకంగా బోర్డు పైన రాసి సెంటర్లో ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షుడు టివివి ప్రసాద్, జిల్లా కార్యదర్శి గడ్డం అంకయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కే సురేష్, సిఐటియు నాయకులు శ్యాం ప్రసాద్, మస్తాన్ షా, ముత్తుకూరు మండల ఆటో యూనియన్ విజయ్ కుమార్ ,ఆటో కార్మికులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని పేద వృద్ధులకు దుప్పట్లు వితరణ చేసినట్లు, సామాజికవేత్త, న్యాయ వాది ఇర్ల వెంకటరమణయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటర మణయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో జీవించాలని కోరారు. ప్రతి ఒక్కరూ అభాగ్యులైన వృద్ధులకు సహాయ పడాలని కోరారు. స్థానికంగా రాత్రి వేళలలో వివిధ కూడళ్ళ ప్రాంతాల రోడ్ల పక్కన, రైల్వే స్టేషన్ ల, ఫుట్ పాత్ లు, వివిధ ప్రదేశాలలో నిరాశ్ర యులు, చలికి వణుకుతూ నిద్రిస్తున్నారని తాము గుర్తించినట్లు తెలిపారు. అటువంటి నిరాశ్రయులైన వృద్ధులను గుర్తించి, తన స్తోమతకు తగ్గట్లు దుప్పట్లు వితరణ చేశానని తెలిపారు. సమాజంలో విద్యార్థులు, యువత సేవా భావంతో జీవించాలని కోరారు.



విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు

విద్యతో పాటు వృత్తి విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న ఒకేషనల్ కోర్సులకు సంబంధించి, నెల్లూరులో విద్యాశాఖ సమగ్ర శిక్ష అభ్యుదయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కిల్ పోటీల్లో కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఫుడ్ ప్రాసెసింగ్లో ప్రథమ స్థానాలు కైవసం చేసుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థినులను సమగ్ర శిక్ష ఏపీఓ వెంకటసుబ్బయ్య, సీఎంఓ సుధీరాబాబు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఈ విద్యార్థినులు ప్రతిభ కనబరుస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో విద్యార్థినులకు నైపుణ్యాలను అందించడంలో ఒకేషనల్ కేర్ టేకర్ నరేష్ కీలక పాత్ర పోషించారని, శిక్షణ ఇవ్వడంలో ఆయన తీసుకున్న చొరవ వల్లనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అధికారులు ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రతిష్ఠను మరింత ఎత్తుకు తీసుకెళ్లినందుకు విద్యార్థినులను, శిక్షణ ఇచ్చిన నరేష్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

వైభవంగా అభిషేక పూజలు

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న వినాయకునికి శనివారం సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా విశేష అభిషేక పూజలు ను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ఆధ్వర్య ంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ రకాల పండ్లు, పాలు, పెరుగు, తేనెలతో ప్రత్యేకంగా అభిషేక పూజలను నిర్వ హించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థినులు

గుమ్మళ్లదిబ్బ విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రస్థాయిలో జరిగే స్కూల్ గేమ్స్ పోటీలకు కోవూరు మండలం, గుమ్మళ్లదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికై తమ పాఠశాల పేరును మరింత ఇనుమడింపజేశారని ప్రధానోపాధ్యాయిని డి. ఇందిరాదేవి తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 23 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో ఎంపికయ్యారన్నారు. అండర్-17 ఫెన్సింగ్ విభాగంలో వై. నాగమాధురి, సాఫ్ట్ బాల్ విభాగంలో పి. దీర్ఘ జిగురు గాయత్రి. టి వెంచమ్మ. జి పార్ధవర్ధన్, బేస్ బాల్లో ఎస్కే ఇర్ఫాన్, పి. సుష్మ ఎంపికయ్యారన్నారు. అదేవిధంగా అండర్-14 విభాగంలో ఫెన్సింగ్ పి. జాయ్, సాఫ్ట్ బాల్లో ఎస్కే అఫ్రిదా రూహీన్, ఎస్కే సుహానా, పి. మన్విత, వి.రావ్యశ్రీ, శ్రీకర్, ఎసి లతీఫ్. బేస్బాల్లో పి. సుష్మ, పి. జాయ్ గురు విజయ్, వై. అంబలి, జి మనస్విని, ఎస్కే సుహానా, ఖోఖో విభాగంలో ఎం. అనూష, జి. సత్యశ్రీ, క్రికెట్లో పార్థవర్ధన్, పి సుభాన్ ఫారూక్ ఎంపికయ్యారన్నారు.. వీరిని తర్ఫీదు చేసిన ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, పీఈటీ అజయ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నా మ న్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.